అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జూన్ 7: ఈనె 9న నిర్వహించనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 10గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించనున్నట్లు తెలిపారు. అనంతరం నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ వెంట ఒరిజినల్ హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫొటో గుర్తింపు కార్డు తీసుకొని రావాలని సూచించారు. బయోమెట్రిక్ ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ వేయకుండా అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోకి అనుమతించమని స్పష్టం చేశారు. అభ్యర్థులు చేతి వేళ్లపై మెహంది, టాటూలు లాంటివి లేకుండా చూసుకోవాలన్నారు. హాల్ టికెట్‌పై పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను తప్పని సరిగా అతికించాలని, లేనిపక్షంలో పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని స్పష్టం చేశారు. జిల్లాలో 14 కేంద్రాల్లో 6098 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.

సిబ్బందికి శిక్షణ

జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో గ్రూప్-1 పరీక్షల సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ, జిల్లా పోలీస్ నోడల్ అధికారి, రీజినల్ కో-ఆర్డినేటర్ సందర్శించారు. రూట్ ఆఫీసర్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. మంది అభ్యర్థులకు ఒక్కరు చొప్పున నియమితులైన ఐడెంటిటీ అధికారులు ప్రతి అభ్యర్థిని పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని, మహిళా అభ్యర్థులను తనిఖీ చేసేందుకు మహిళా సిబ్బందితో పాటు ప్రత్యేక కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈనెల 8న ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్, ఇన్విజిలేటర్లు, సెక్యూరిటీ సిబ్బంది, ఐడెంటిటీ అధికారులు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించాలన్నారు. పోలీసుల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాల తరలింపు ఉంటుందన్నారు. ప్రతి అంశం సీసీ కెమెరాలో రికార్డు అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీసీపీ (అడ్మిన్) రాజు, రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కే లక్ష్మీనర్సయ్య , సీ సెక్షన్ పర్యవేక్షకుడు ప్రకాశ్ పాల్గొన్నారు

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లిరూరల్, జూన్ 07: అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను బడులు ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీఈడీవో జీ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాఘవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతు పనులను శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈజీఎస్ ఏపీవో రమేశ్ బాబు, టెక్నికల్ అసిస్టెంట్ వెంటేశం గౌడ్, హెచ్ఎం హన్మంతు, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

10న సదరం స్లాట్ బుకింగ్..

పెద్దపల్లి, జూన్ 7: దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఈనెల 10న ఉదయం 11.35 గంటల నుచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికెట్ ఉన్న వారు రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మానసిక వైకల్యం, బుద్ధిమాంధ్యం ఉన్న వారు ఈనెల 13న నిర్వహించే క్యాంప్ స్లాట్ కోసం, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్న వారు జూన్ 20న నిర్వహించే క్యాంప్ స్లాట్ కోసం, శారీరక వైకల్యం గలవారు ఈ నె 27నాటి క్యాంప్ స్లాట్ కోసం సోమవారం ఉదయం 11.35 గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రశీదుతో పాటు వైక్యల పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్‌లను తీసుకొని రావాలని డీఆర్‌డీఓ ఆర్ రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

'బడిబాట'లో డీఈవో మాధవి

కాల్వశ్రీరాంపూర్: బడిబాట ర్యాలీలో పాల్గొన్న డీఈవో మాధవి

కాల్వశ్రీరాంపూర్, జూన్ 7: ప్రభుత్వ పాశాలల్లో చదివే విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని డీఈవో మాధవి పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కాల్వశ్రీరాంపూర్‌లో శుక్రవారం నిర్వహించిన ర్యాలీకి డీఈవో మాధవి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డిలతో కలిసి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు ధీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన అందించడంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంఈవో సురేందర్, ఎంఎన్‌వో మహేశ్ ,ఎంపీవో గోవర్ధన్, హెచ్ఎం సునీత, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లుపాల్గొన్నారు.

23వ డివిజన్‌లో బడిబాట

జ్యోతినగర్, జూన్ 7: ఎన్టీపీసీ పట్టణం 23వ డివిజన్‌లో అంగన్‌వాడీలు బడిబాట నిర్వహించారు. సూపర్‌వైజర్ పుష్పలత, అంగన్ వాడీ టీచర్లు వెంకటలక్ష్మీ, రమాదేవి, సుధారాణి, అమృత, పుష్పాలతలు పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్‌లోని ఆటోనగర్, భీమునిపట్నం, సుభాశ్‌నగర్, అంబేద్కర్‌నగర్, కాకతీయనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహించిన బడిబాటలో వారు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఉచిత విద్య బోధన. పౌష్టికాహారం పంపిణీపై అవగాహన కల్పించారు. ఇక్కడ చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ సతీశ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే రామగుండంలోని సుభాశ్‌నగర్‌లో బడిబాట కార్యక్రమం జరిగింది. ఇక్కడ పాఠశాల హెచ్ఎం ఆశ్మీర శారద, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రౌఫ్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, ప్రసాద్, రాజమల్లు ఉన్నారు.

దేహదానానికి దంపతుల అంగీకారం

కోల్‌సిటీ, జూన్ 7: గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన సింగరేణి రిటైర్డ్ సీనియర్ మైనింగ్ సూపర్‌వైజర్ బత్తుల చక్రపాణి-మంగమ్మ దంపతులు దేహదానం చేసేందుకు ముందుకువచ్చారు. తమ మరణానంతరం పార్థివ దేహాలను కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయాలని తెలంగాణ నేత్ర, అవయవ శరీర దాతల అసోసియేషన్ ప్రతినిధులకు సమాచారం అందిం చారు. శుక్రవారం ఆ దంపతుల నుంచి అంగీకార పత్రం స్వీకరించారు. సమాజ హితం కోసం తమ దేహాలు వైద్య విద్యా ర్థుల పరిశోధనలకు ఉపయోగపడాలని ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల అభినందించారు. దంపతులను పలువురు స్ఫూర్తిగా తీసుకొని సామాజిక బాధ్యతగా భావించి మరణానంతరం నేత్ర, శరీర దానంకు ముందుకు రావాలని కోరారు. కార్యఖ్రమంలో అవయ వదాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కామిడి సతీశ్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సకల కళా వల్లభుడు.. చంద్రపాల్

చంద్రపాల్‌ను సన్మానిస్తున్న పలు సంఘాల బాధ్యులు

కోల్‌సిటీ, జూన్ 7: సకల కళా వల్లభుడు.. చంద్రపాల్ అని పలువురు కొనియాడారు. సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-1లో ఈపీ ఆపరేటర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన పోతుల చంద్రపాల్‌ను గోదావరిఖనిలో స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, నియర్ అండ్ డియర్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, గోదావరి సరిగమలు, రామగుండం యూట్యూబర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. చంద్రపాల్ కళా రంగంలోనే గాకుండా క్రీడా రంగంలోనూ కోలిండియా స్థాయిలో రాణించి సింగరేణి పేరు నిలబెట్టాడని కొనియాడారు. తన ఉద్యోగ విరమణ రోజున మరణానంతరం దేహదానం చేయడానికి అంగీకరించి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ప్రధానంగా హాస్యం విలువను చాటుతూ పలు సందేశాత్మక హాస్య లఘు చిత్రాలను తీశాడన్నారు. ప్రతి ఒక్కరూ నవ్వడం అలవాటు చేసుకోవాలన్న తపనతో స్థానికంగా స్మైల్ ప్లీజ్ సమూహం ఏర్పాటు చేసి ఎంతో మంది హాస్యప్రియులను తయారు చేస్తున్నాడన్నారు. మేజిక్ రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమరేందర్, దయానంద్ గాంధీ, దామెర శంకర్, సంజయ్‌కుమార్, వేల్పుల మురళీధర్, గట్టయ్య, వెంకటస్వామి, అందె సదానందం, మేజిక్ హరి, వాసు, అంజయ్య, సోగా ల వెంకటి, వెంకట్రాజం, మూల శంకర్, సంపత్, రాజేశ్వరరావు తదితరులున్నారు.

రైల్వేగేట్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీస్తున్న ఎమ్మెల్యే విజయరమణరావు

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు

- ఎమ్మెల్యే విజయరమణారావు
- చందపల్లిలో డీబీఆర్ ఇండ్ల పరిశీలించిన

పెద్దపల్లి టౌన్, జూన్ 7: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పెద్దపల్లి-చందపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులకు అందజేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని రైల్వేగేట్ సమీపంలో 15వ వార్డు చందపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులైన నిరుపేదలకు డబూల్ ఇండ్లు అంజేస్తామని తెలిపారు. డబుల బెడ్ రూం ఇండ్లల్లో ప్రధానంగా కరెంట్, తాగు నీరు, డ్రైనేజి, పూర్తి స్థాయిలో రోడ్లు కాలేదన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను శరవేగంగా జరిగేలా చూడాలని ఆయమా శాఖల అధికారులను ఆదేశించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, తూముల సభాశ్‌రావు, భూతగడ్డ సంపత్, నెత్తేట్ల స్వరూప-కొమురయ్య, నాయకులు సందనవేణ రాజేందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, తోట పణింద్రభూపతి, రాకేశ్, మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ పాలనపైన ప్రజల్లో అసంతృప్తి

పదేళ్ల బీజేపీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని ఆర్కే గార్డెన్స్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతులకిచ్చిన హామీని నిలబెట్టుకున్నదన్నారు. కోతలేకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బీజేపీ రామ మందిరం, శ్రీరాముని అక్షింతల పేరిట అమయాక మహిళల ఓట్లను రాబట్టే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మత తత్వ పార్టీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ చేసిన వీరోచిత పోరాటం ఫలించిందన్నారు. ఇక్కడ జడ్పీటీసీ సభ్యులు బండారు రామ్మూర్తి, మాజీ జడ్పీటీసీ గోపగాని సారయ్యగౌడ్, నాయకులు నర్సింహారెడ్డి, గండు సంజీవ్, నూగిల్ల మల్లయ్య, దొడ్డుపల్లి జగదీశ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి రూరల్, జూన్ 7: జిల్లా లోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేశ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి మండలం పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన మధ్యాహ్న భోజన వర్కర్లు శుక్రవారం సమావేశమయ్యారు. పలు సమస్యలపై పలు సమస్యలపై చర్చించారు. జిల్లా అధ్యక్షురాలు బండారి వసంత, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓదెల రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు పాఠకుల కళావతి, జిల్లా సహాయ కార్యదర్శి ధరణి సుమలతలతో పాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పలు పాఠశాలల మధ్యాహ్న భోజన వర్కర్లు పాల్గొన్నారు.

10నుంచి ప్రజావాణి

పెద్దపల్లి, జూన్ 7:లోక్ సభ సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.లోక్ సభ ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉండడంతో తాత్కాలికంగా నిర్వహించలేదన్నారు. ఈనెల 10 నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి ఉంటుందని వివరించారు. ప్రజలు గమనించి ప్రజావాణిలో తమ అర్జీలను అందించాలని కలెక్టర్ కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Karimnagar-Hyd Highway Road, R.K.Colony Residential & Commercial 6 Guntas Plots are available. Contact on: 7780646886.
NT-327730

CHANGE OF NAME

★I, MOHAMMAD IBRAHEEM S/o MOHAMMAD AHMED PASHA (ols name) Age 40 Years, R/o H.No: 6-75, Razvi Colony, Mandal Kamnala, Dist Karimnagar., I have Changed my name as MOHAMMAD IBRAHIM S/O MOHAMMAD AHMED PASHA (New Name).
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

జీడీకే-1 సీహెచ్‌పీపై భద్రతపై అవగాహన

గోదావరిఖని, జూన్ 7: సింగరేణి ఆర్జీ-1 జీడీకే-1 సీహెచ్‌పీలో కార్పొ రేట్ సేఫ్టీ ఆదేవాలతో ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు పని ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండి రక్షణ సూత్రాలను పాటిస్తూ పని చేయాలని, రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, జీడీకే-1 సీహెచ్‌పీలో గతంలో మాదిరిగానే ఇదే విధంగా అప్రమత్తంగా ఉండి ముమ్ముందు కూడా ప్రమాదాలు జరగకుండా బొగ్గు రవాణా చేసి సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని వక్తలు తెలిపారు. ఏజీఎం ఎస్‌వీ రాంమ్మూర్తి, హెచ్ఓడీ దాసరి శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస రావు, డీవైఎస్ఈ హరీశ్‌కుమార్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మల్లేశం, వేణు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు రాజేందర్, రాజేశ్వరరావు, ఇతర కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

రామగుండం బల్దియాలో స్పెషల్ డ్రైవ్

కోల్‌సిటీ, జూన్ 7: రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు శుక్రవారం గోదావరిఖనిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. స్థానిక ప్రధాన కూరగాయల మార్కెట్ పక్కన గల పెద్ద కాలువ వంతెన వద్ద వ్యర్థాలను తొలగించారు. వంతెన కింద నుంచి మురుగు నీరు సాఫీగా ప్రవహించడానికి వీలుగా పూడిక తీశారు. డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు పనులను పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. వర్షాకాలంలో నీళ్లు నిలిచి లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా నగరంలోని అన్ని ప్రధాన కాలువల్లోనూ పూడిక తొలగింపు పనులు చేపట్టినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. వ్యర్థాలు కాలువలో పడవేయకుండా కూరగాయలు, పళ్ల వ్యాపారులు, స్థానికులు సహకరించాలని ఆయన కోరారు.

పెద్దపల్లిలో స్కూటీ చోరీ

పెద్దపల్లి టౌన్, జూన్ 7: పెద్దపల్లిలో కోర్టు సమీపంలోని గుప్తా ప్రైవేట్ దవాఖాన ఎదుట నిలిపిన ఎరుపు రంగు స్కూటీని గుర్తు తెలియని వ్యక్తి అపహరించాడు. ఈ దృశ్యం సీసీ కెమెర్లాల నిక్షిప్తమైంది. కోర్టు సమీపంలోనే స్కూటీ చోరీ కావడంతో ద్విచక్రవాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అయ్యప్ప దేవాలయంలో దొంగతనం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల సహాయంతో 24 గంటల్లోనే పట్టుకున్న పోలీసులకు స్కూటీ దొంగతనం మరో సవాల్‌గా మారింది. పెద్దపల్లి ఎస్ఐ-2 మల్లేశ్ రంగ ప్రవేశం చేసి సీసీ కెమెరాల ఆధరంగా పరిశోధన చేస్తున్నారు. స్కూటి ఎత్తుకెళ్లిన దొంగ వివరాలు తెలిసిన వారు ఈ ఫోన్ నంబర్ల (8712656506, 8341039903)కు సమాచారం ఇవ్వాలని కోరారు.

డీజిల్ బూజర్ టాప్ లోడింగ్ ప్రారంభం

గోదావరిఖని, జూన్ 7: సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సైటాఫీసులో ఇండియన్ ఆయిల్ బంక్‌లో డీజిల్ బూజర్ టాప్ లోడింగ్ సౌకర్యాన్ని శుక్రవారం సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. డీజిల్ బంక్ సామర్థ్యం 119 కిలో లీటర్ల నుంచి 154 కిలో లీటర్లకు పెంచుతూ నూతన సాంకేతికతను జోడించి టాప్ లోడింగ్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. నిమిషానికి 60 నుంచి 70 లీటర్ల ఫిల్లింగ్ సామర్థ్యం నుంచి 300 లీటర్ల సామర్థ్యంకు పెంచినట్లు తెలిపారు. పెట్రోలియం, పేలుడు పదార్థాలు భద్రతా సంస్థ అనుమతిని పొందినదని తెలిపారు. అనంతరం వ్యూ పాయింట్‌ను సందర్శించి కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్‌మైన్, ఓసీపీ-1 ఎక్స్ ప్యాన్షన్‌కు ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియాను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఓసీపీ-1 ఉత్పత్తి స్థితిగతులను నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తీసుకోవాల్సిన చర్యలను, యంత్రాల వినియోగం, వాటి పనితీరు తదితర అంశాలపై చర్చించి తగు సూచనలు చేశారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించడానికి తగిన చర్యలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీజీఎం కమల్ షీల్, జీఎం సుధాకర్ రావు, పీవో రాధాకృష్ణ, పీఈ శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, ఉదయ్ భాస్కర్ తదితరులున్నారు.

నిబంధనలను ఉల్లంఘిస్తున్న 'సెయింట్‌క్లేయిర్'

పాఠశాలలో రిజిస్ట్రేషన్ ఫారం కోసం క్యూలైన్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు

జ్యోతినగర్, జూన్ 7: ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేయిర్ పాఠశాల యాజమాన్యం విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘించి ముందస్తుగా అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించింది. ఏకంగా పాఠశాల నోటీస్ బోర్డుపై అడ్మిషన్ కోసం నోటీస్ విడుదల చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్ కోసం పాఠశాలకు శుక్రవారం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నెల 11, 12 తేదీల నుంచి అడ్మిషన్‌లు చేపడుతామని, రెండు రోజుల పాటు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నోటీసు బోర్డులో యాజమాన్యం పేర్కొంది. అలాగే ఈ నెల 10న స్కూల్ అడ్మిషన్‌కు ప్రవేశ పరీక్ష చేపడుతామని, 12న ఫలితాలు విడుదల చేస్తామని, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొనడంతో తల్లిదండ్రులు బారుల తీరారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘించడం, ప్రవేశ పరీక్ష చేపట్టడం ఏటా ఇక్కడ పరిపాటిగా మారిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యాశాఖ నిబంధలను తుంగలో తొక్కుతున్న సెయింట్ క్లేర్ పాఠశాల యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కవి దేవి యాదగిరికి కవితా పురస్కారం

ధర్మారం,జూన్7: ధర్మారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కథా రచయిత దేవి యాదగిరికి కవితా పురస్కారం లభించింది. యాదగిరి దశాబ్ద కాలంగా వివిధ సాహితీ ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. ఆయన కొలిమి, బతుకు బండి అనే కథా సంపుటిని రచించారు. ఆ రచనలు వివిధ దిన పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి వాసా ప్రభావతి స్మారకంగా నిర్వహించిన వచన, కవితా పోటీలల్లో యాదగిరి రాసిన కవిత్వం 'మౌన యాగం' కవితకు ప్రథమ బహుమతి పురస్కారానికి ఎంపికైంది. గురువారం రాత్రి హైదరాబాద్‌లో వాసా ప్రభావతి ట్రస్ట్ ఆధ్వర్యంలో కవితా పురస్కార ప్రదానం చేశారు. రూ.3,000 నగదు ప్రోత్సాహకం అందించి సన్మానించారు. యాదగిరికి పురస్కారం రావడంపై పట్ల సాహితీ వేత్తలు కందుకూరి అంజయ్య, దేవి శ్రీహరి, బొల్లి స్వామి తదితరులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన వంశీకృష్ణ

పెద్దపల్లి టౌన్, జూన్ 7: పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించిన గడ్డం వంశీకృష్ణ శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో టికెట్ ఇచ్చిన అధిష్టానానికి, తన గెలుపు కోసం శ్రమించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి నియోజకవర్గ అభివృద్ధే చచేపనిచేయనున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధర్మారం,జూన్7:ధర్మారం మండలం కటికెనపల్లిలో ఇటీవల హత్యకు గురైన రేండ్ల నరేశ్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.ఈ నెల 2న నరేశ్‌ను అదే గ్రామానికి చెందిన కొందరు హత్య చేశారు. బాధిత కుటుంబాన్ని విప్, ఎమ్మెల్సీ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. పార్టీ పరంగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అందుబాటులోకి పాఠ్య పుస్తకాలు

ముత్తారం, జూన్ 07: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత, జడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సరిపడా పాఠ్య పుస్తకాలు మండల విద్యావనరుల కేంద్రంలోకి వచ్చాయని మండల విద్యా శాఖ అధికారి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 18 ప్రాథమిక, 3 ప్రాథమికొన్నత, 8 జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలున్నాయని అందులో చదువుతున్న విద్యార్థులకు గాను ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అన్ని పాఠ్య పుస్తకాలు వచ్చాయని త్వరలోనే వాటిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని అమె తెలిపారు.

అపూర్వ సమ్మేళనం

గురువులతో పూర్వ విద్యార్థులు

ముత్తారం, జూన్ 7: లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను ఆహ్వానించారు. పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి పాల్గొన్నారు. అప్పటి ఉపాధ్యాయులకు సన్మానించారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు బర్ల జ్యోతి, లావణ్య, కోమలత, శ్రీలత, సంధ్య, తిరుమల, రజిత, శైలజ, స్వరూప, కవిత, కుమార్, శ